క్లుప్తంగా

డీఎస్పీ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు చేపట్టిన భక్తవత్సలం

తిరుపతి క్రైమ్ : తిరుపతి డీఎస్పీగా భక్తవత్సలం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శ్రీవారి పాదాలు చెంత పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తామని తెలిపారు.

విద్యార్థికి అభినందన


లక్ష్మణ్‌ను అభినందిస్తున్న ప్రణీత్

తిరుపతి రూరల్ : ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థి లక్ష్మణ్‌ను ప్రణీత్ ఫౌండేషన్ నిర్వాహకుడు ప్రణీత్ అభినందించారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పదోతరగతిలో చక్కటి మార్కులు సాధించిన పేద విద్యార్థులు లక్ష్మణ్, ఉషశ్రీని తమ ఫౌండేషన్ తరఫున ఇంటర్ చదివించామన్నారు. వీరిలో లక్ష్మణ్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో 470 మార్కులకు 462 మార్కులు సాధించాడని తెలిపారు. ఈ మేరకు విద్యార్థితోపాటు తల్లిదండ్రులను అభినందించినట్లు వెల్లడించారు.

జార్జిరెడ్డి ఆశయ సాధనే లక్ష్యం


నివాళులర్పిస్తున్న నేతలు

తిరుపతి కల్చరల్ : ఉద్యమ స్ఫూర్తి జార్జిరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా పోరాటం సాగిస్తామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు జాకీర్ తెలిపారు. సోమవారం నారాయణపురంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జార్జిరెడ్డి 53 వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో నేతలు హరికృష్ణ, వెంకటరత్నం, భారతి, లోకేష్, శోభ, కృష్ణమూర్తి, సుజాత, అరుణ, లక్ష్మి పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళి


నివాళులర్పిస్తున్న రంగస్థలి నేతలు

తిరుపతి కల్చరల్ : మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఎస్వీయూ ఆవరణలోని ఆయన విగ్రహానికి సోమవారం రాయలసీమ రంగస్థలి కళాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, రాజశేఖర్, హేమంత్‌కుమార్, నరేష్ నాయుడు, మధు, బ్రహ్మానందరెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

ముగిసిన మ్యాజిక్ వర్క్‌షాప్


చిన్నారులతో మెజీషియన్, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేమన విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు విద్యార్థులకు నిర్వహించిన ఉచిత మ్యాజిక్ శిక్షణ వర్క్‌షాప్ సోమవారంతో ముగిసింది. మెజీషియన్ ఎంఎస్ యుగంధర్‌బాబు శాస్త్రీయ అవగాహనతో కూడిన మ్యాజిక్‌ను పిల్లలకు నేర్పించారు. కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం గౌరవాధ్యక్షుడు టింకాలయ దామోదరం, కార్యదర్శి మల్లారపు నాగార్జున, నడ్డి నారాయణ, రెడ్డెప్ప, బిర్లా నాయుడు, వెంకటరమణ, మునిలక్ష్మి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన


కుంకుమార్చన నిర్వహిస్తున్న అర్చకులు

చంద్రగిరి : మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. మంగళవారం కూడా ఆలయంలో లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నట్లు ఈఓ మమత తెలిపారు.

అజరామరం

జోహార్లర్పిస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి


అంబేద్కర్ చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి


నివాళులర్పిస్తున్న మేయర్ శిరీష, కమిషనర్ మౌర్య.



నివాళులు అర్పిస్తున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ


మహతిలో..

అంబేద్కర్ జయంతిని సోమవారం తిరుపతి.. చంద్రగిరి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత సేవలను స్మరించుకున్నారు. బడుగు బలహీనవర్గాలకు హక్కులు కల్పించిన మహనీయునికి నివాళులర్పించారు. భావితరాలకు దిశానిర్దేశం చేసిన దార్శనికుడికి పుష్పాంజలి ఘటించారు. అజరామర కీర్తిప్రతిష్టలను ఆర్జించిన ఆదర్శమూర్తికి జోహార్లర్పించారు.

- తిరుపతి అర్బన్/ తిరుపతి కల్చరల్/ తిరుపతి సిటీ/ తిరుపతి తుడా/ తిరుపతి రూరల్/ తిరుపతి గాంధీరోడ్/ తిరుపతి మంగళం/ చంద్రగిరి/ పాకాల


చంద్రగిరిలో..


ఎస్వీ మెడికల్ కళాశాలలో..


స్విమ్స్‌లో..


పాకాలలో..


వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నేతలు..


దళిత కాపు బీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మహిళా వర్సిటీలో మాట్లాడుతున్న న్యాయమూర్తి గురునాథ్


నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌ఓ బాలకృష్ణ నాయక్

అదుపులోకి అధనం!

ఎస్వీయూపై అ'ధన'పు భారం తగ్గనుంది. ఓవర్ టైమ్ డ్యూటీలకు చెక్ పడనుంది. పనిభారం పేరుతో పొందుతున్న అధిక వేతనాలకు కాలం చెల్లనుంది. ఓటీల కింద కేటాయిస్తున్న వర్సిటీ అభివృద్ధి నిధుల వ్యయం అదుపులోకి రానుంది. కొందరు ఉద్యోగులు.. విశ్రాంత సిబ్బంది అదనపు ఆర్జన ఇకపై ఆగిపోనుంది.

- ఎస్వీయూలో ఓవర్‌టైమ్ డ్యూటీ పేరుతో ఓవరాక్షన్
- ప్రధాన సెక్షన్లలో పనిభారం పేరిట ఓటీలు
- కొందరు ఉద్యోగులకు రూ.25వేలకు పైగా అదనపు లబ్ధి
- వర్సిటీలో టీసీఎస్ చేతిలోకి ఎగ్జామినేషన్ సెక్షన్?



తిరుపతి సిటీ: ఎస్వీయూలో ఎగ్జామినేషన్, ఫైనాన్స్ సెక్షన్లలో పనిచేస్తున్న ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది పనిభారం పేరుతో ఓటీలు చేస్తూ జీతమంత అదనపు ఆదాయం పొందుతున్నారు. రోజుకు నాలుగు గంటలపాటు అదనంగా పనిచేస్తూ ఒక్కో ఉద్యోగి మూడు నెలలకు ఒకసారి రూ.25 వేలకు పైగా లబ్ధి పొందుతున్నారు. దీంతో వేతనాలతో పాటు వర్సిటీ అభివృద్ధి నిధుల నుంచి రూ.లక్షలలో చెల్లించాల్సి వచ్చేది. ఉదయం 8 నుంచి 10గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు అదనపు డ్యూటీలను నిర్వహించే ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బందికి ఇక చెక్ పడనుంది.

అవసరానికి మించి డ్యూటీలు

అనవసర ఓటీలతో వర్సిటీ నిధులను లూటీ చేస్తున్న సిబ్బందిని కట్టడి చేసేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎగ్జామినేషన్ సెక్షన్లలో ప్రధానంగా యూజీకి చెందిన బీ5 విభాగంలో, ప్రొఫెషనల్ కోర్సులకు చెందిన బీ6, ప్రశ్నపత్రాలు, పీహెచ్‌డీకి సంబంధించిన బీ7, యూజీ పేపర్ వాల్యువేషన్ ప్రక్రియను కొనసాగించే బీ10 సెక్షన్లతో పాటు ఈడీపీ సెల్, ఫైనాన్స్ సెక్షన్లలో ఓటీల కారణంగా వర్సిటీపై ఆర్థిక భారం పడుతోంది. దీంతో పాటు రిజిస్ట్రార్, వీసీ కార్యాలయాల్లోనూ అనవసర ఓటీ డ్యూటీలు అధికంగా నమోదు కావడం గమనార్హం.

ఇకపై అడ్డుకట్టే!

ఎస్వీయూలో ఇప్పటివరకు ఓటీల పేరుతో జరుగుతున్న లూటీకి చెక్ పెట్టేందుకు పరీక్షల విభాగంలో జరిగే ప్రక్రియను పూర్తి స్థాయిలో టీసీఎస్ సంస్థకు అప్పగించేందుకు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే లా, ఎంబీఏ పరీక్షల వాల్యుయేషన్ కొనసాగిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యూజీ, పీజీ కోర్సుల పరీక్షల వాల్యుయేషన్‌తో పాటు పలు ప్రక్రియలను ఆ సంస్థకు అప్పగించనున్నారు. దీంతో ఇక ఓటీలతో వర్సిటీని లూటీ చేస్తున్న సిబ్బందికి అడ్డుకట్ట పడ్డట్టే అని వర్సిటీ అధికారులు వెల్లడిస్తున్నారు.

పారదర్శకత కోసమే..



పరీక్షల విభాగం అత్యంత పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో టీసీఎస్ సంస్థ సేవలను కొన్ని కోర్సులకు వినియోగిస్తున్నాం. త్వరలో యూజీ, పీజీ పేపర్ వాల్యుయేషన్ ప్రక్రియలను సైతం టీసీఎస్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తాం. దీంతో ఓటీలకు చెక్ పెడుతూ, విద్యార్థులకు సత్వరం ఫలితాలను అందిస్తాం. మార్కుల జాబితాలను, ధ్రువీకరణపత్రాలను పారదర్శకంగా అందిస్తాం.

- సీహెచ్ అప్పారావు, వీసీ, ఎస్వీయూ

పార్టీ పటిష్టతకు సమష్టి కృషి

తిరుపతి రూరల్ : మండలంలోని ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీలో వైఎస్సార్‌సీపీ పటిష్టతకు సమష్టిగా కృషి చేస్తామని మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పార్టీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని పార్టీ నేతలతో కలసి ఘనంగా సత్కరించారు. మునికృష్ణ మాట్లాడుతూ శెట్టిపల్లి, మంగళం, న్యూ మంగళం, తిరుమలనగర్, రణధీరపురం, సప్తగిరి నగర్ పంచాయతీల్లో పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు శివశంకరరాజు, లక్ష్మయ్య, గొల్ల మురళి రాయల్, మల్లెమొగ్గల ఉమాపతి, సురేష్ యాదవ్, భాస్కర్‌రెడ్డి, రమేష్, శ్రావణ్, కన్నయ్య, దయ, మణి, బాబు, సుధాకర్‌రెడ్డి, యువ రాజు, నాగరాజ యాదవ్ పాల్గొన్నారు.


మోహిత్ రెడ్డిని సత్కరిస్తున్న నేతలు

పారదర్శకంగా టీడీఆర్ బాండ్ల పంపిణీ

తిరుపతి తుడా : మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో 22 మందికి టీడీఆర్ బాండ్లు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ నిర్వాసితులకు సంబంధించి 95 శాతం ఆన్‌లైన్ పూర్తి చేశామని, కోర్టు కేసులు, ప్రభుత్వ, టీటీడీ భూములు, 22 ఏ కింద ఉన్నవి మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. టీడీఆర్ బాండ్ల కమిటీ సమావేశంలో 96 మందికి ప్రీ అప్రూవల్ తీసుకుని అర్హత ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇస్తే తర్వాత బాండ్లు అందజేస్తామని వివరించారు. వీరు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆర్డీ విజయభాస్కర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఏసీపీలు బాలాజీ, మూర్తి పాల్గొన్నారు.


లబ్ధిదారులకు బాండ్లు అందిస్తున్న కమిషనర్ మౌర్య

చికిత్సపొందుతూ యువకుడి మృతి

తిరుమల : తిరుమలలో ముగ్గురు ట్యాక్సీ డ్రైవర్లు ఈ నెల 11వ తేదీ దాడి చేయడంతో అన్నమయ్య జిల్లాకు చెందిన శివ(27) అనే ట్యాక్సీ డ్రైవర్ తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ క్రమంలో ఇద్దరు నిందితులను తిరుమల టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది.

నోటీస్ బోర్డు

- బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో ఉదయం 11.30 గంటలకు మేడే వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ.
- ఎస్వీయూ పరిధిలోని పీజీ కళాశాలల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సైన్స్ గ్రూప్ కోర్సుల 4వ సెమిస్టర్ ప్రారంభం.
- భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండల సర్వసభ్య సమావేశం ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ యుగంధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గిడ్డయ్య తెలిపారు.

ఘనంగా మహిళా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం


ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీని స్థాపించిన ఎన్టీఆర్‌ను స్మరించుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ ఉమ మాట్లాడుతూ 1983 ఏప్రిల్ 14వ తేదీన మహిళల కోసం ప్రత్యేక వర్సిటీని ఎన్టీఆర్ తిరుపతిలో ఏర్పాటు చేశారని తెలిపారు. రిజిస్ట్రార్ రజని పాల్గొన్నారు.

పరిపూర్ణం.. బ్రహ్మోత్సవం


తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

చంద్రగిరి : శ్రీ కోదండరామ స్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో పరిపూర్ణమయ్యాయి. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణులతోపాటు చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా చక్రస్నానం జరిపించారు. ఈ క్రమంలో వేదమంత్రోచ్చారణల నడుమ ధ్వజావరోహణం చేపట్టారు. ఆలయ డిప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు పాల్గొన్నారు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

యూనిఫామ్ పంపిణీ


యూనిఫామ్ పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

తిరుపతి రూరల్ : మండలంలోని పేరూరు పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి సోమవారం నిర్వహించిన గ్రామ సభలో యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దామినేటి కేశవులు, ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, ఉపసర్పంచ్ పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం


అన్నదానం చేస్తున్న ఆటో సంఘం నేతలు

తిరుపతి కల్చరల్ : అంబేడ్కర్ తల్లి దీవెన ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ పార్సిల్ ఆఫీస్ వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. యూనియన్ అధ్యక్షుడు పి.బాలకృష్ణ, నేతలు శ్రీరాములు, జగదీష్, విఘ్నేష్ పాల్గొన్నారు.